




సిపిఐ రామకృష్ణను కలిసిన కరేడు రైతులు

ప్రజాశక్తి-కందుకూరు

ఉలవపాడు మండలం కరేడు భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మిరియం శ్రీనివాసులు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను కలిశారు. ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. అందులో పాల్గొనడానికి వచ్చిన రామకృష్ణను కరేడు ఉద్యమ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రైతు ఉద్యమానికి అండగా నిలవాలని కోరారు. గత నెలలో రామకష్ణ కరేడులో పర్యటించి రైతు ఉద్యమానికి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే.కరేడు భూఉద్యమానికి సిపిఐ అండదండలు ఇస్తుందని రామకృష్ణ వారికి చెప్పారు.



రామకృష్ణను కలిసిన కరేడు రైతులు

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ



మాట్లాడుతున్న కె సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎపి అంగన్‌వాడీ ర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 11వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా కె.సుబ్బరావమ్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తిఅయ్యాయని, ఈ కాలంలో అంగన్‌వాడీ సేవలు గుర్తించే విధంగా కార్యకర్తలు ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. అటువంటి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గర్తించకపోవడం దారుణమన్నారు. ఈ మహాసభలో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నదే ప్రధాన డిమాండ్ అన్నారు. 45,46 లేబర్ కాన్ఫరెన్స్ నిర్ణయం ప్రకారం పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు కావడం లేదని, అంగన్‌వాడీలను కార్మికులుగా గుర్తించి పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని 2013లో నిర్ణయిస్తే నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యధోరణి అవలంబిస్తున్నాయన్నారు. కనీస వేతనంగా రూ.26 వేల అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌రూ.24,800లు, హెల్పర్లకు రూ.20,300లు వేతనంగా అందజేయాలని గుజరాత్ హైకోర్టు చాలా మంచి తీర్పు ఇచ్చిందన్నారు. న్యాయస్థానాలు స్పందించి తీర్పులు ఇస్తుంటే పాలకులు మాత్రం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. 2022లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం అంగన్‌వాడీలు గ్రాడ్యూటీకి అర్హులే అని, ఖచ్చితంగా పేమెంట్ ఆఫ్ గ్రాడ్యూటి చట్టాన్ని వీరికి వర్తింప చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా అంగన్‌వాడీలకు గ్రాడ్యూటిని దశల వారీగా అమలు చేస్తామని జివో విడుదల చేశారని, ఈ జివో అసమగ్రంగా ఉందని, దానిని మార్పుచేయాలని, పేమెంట్ ఆఫ్ గ్రా డ్యూటీ చట్టాన్ని అనుసరించి జివోను విడుదల చేసి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 6832 మినీ సెంటర్లు ఉంటే వాటిలో 4687 మనీ సెంటర్లకు మాత్రమే 1810 మినీ సెంటర్లను క్వాలిఫికేషన్ సడలింపు ఇచ్చి అంగన్‌వాడీ ప్రధాన సెంటర్లుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆగష్టు 4వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు తమ ఫోన్లు బంద్ చేసి ఆన్‌లైన్ సేవలు నిలిపివేసి ఆందోళన చేశారని,90 శాతం సెల్‌ఫోన్లు పనిచేయకపోయి నప్పటికీ య్యాప్‌ల ద్వారా సేవలందించాల్సిందే అని మానసికంగా అంగన్‌వాడీలను వేదిస్తు వత్తిడికి గురి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు 5జి ట్యాబ్‌లు అందజేయాలని, ఎఫ్ఆర్ఎస్‌లు, ఇన్, అవుట్ వంటివి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన అమరవీరులకు మహాసభ సంతాప తీర్మానం చేసి రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ మహాసభకు ప్రారంభోత్సవ ఉపన్యాసం సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, టి.వి.వి ప్రసాద్, జి.వెంకటేశ్వర్లు, వెంకయ్యలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు వై.సుజాతమ్మ, ఏ.కామాక్షి, మల్లెమ్మ, రజని, ఎస్‌కె షాహీనా బేగం, నాగభూషణమ్మ, పుష్పలత, ఎల్.వి.శేషమ్మ,ప్రమిల, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ 11వ మహాసభ శనివారం ముగిశాయి. ఈ మహాసభలు ముగిసిన అనంతరం నూతన జిల్లా కమిటిని ప్రకటించారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలిగా షేక్ రెహనాబేగం, అధ్యక్ష, కార్యదర్శులుగా ఎల్.వి.శేషమ్మ, ప్రధాన కార్యదర్శిగా వై.సుజాతమ్మ,కోశాధికారిగా మల్లెమ్మ, మరో 20 మందితో ఆఫీస్ బేరర్స్ మొత్తం 43 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రకటించారు.



ఆక్వా రంగానికి గుదిబండ 'ట్రంప్' సుంకం

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ -సబ్సిడీలతో ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న ఎపి రైత సంఘం నాయకులు

ఆక్వా రంగంపై తన ఇష్టానుసారంగా సుంకం విధిస్తూ అమెరికా దేశ ప్రధాని ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయం ఆ రంగానికే గుదిబండలా మారిపోయిందని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ నాయకత్వం పేర్కొంది. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రొయ్యల రైతుల పాలిట గుదిబండగా మారిన 'ట్రంప్ సుంకాలు' రద్దు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆక్వారంగం రైతుల చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టిలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్, అధ్యక్షులు పి.శ్రీరాములు జిల్లాలోని పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల ఆక్వా రంగం దివాలా తీస్తే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి ప్రధాన కారణం వాణిజ్య ఒప్పందాలల్లో భాగంగా అమెరికా ప్రభుత్వం వారికి అనుకూలంగా లేని దేశాలపై తమ ఇష్టాను సారంగా సుంకాలను విధించే విధంగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆక్వా రైతాంగానికి తీవ్రమైన నష్టం చేకూరే విధంగా అమెరికా దేశం నిర్ణయం తీసుకుంటున్నా నాయకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆక్వా రంగంపై ఇప్పటికే అమెరికా దేశం 25 శాతం సుంకం విధిస్తుండగా మరి కొన్ని రోజుల్లో ఆ సుంకాన్ని 50 శాతానికి పెంచనున్నదన్నారు. దీని వల్ల ఆక్వా రైతాంగం పూర్తి స్థాయిలో నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దేశంలో ఆక్వా రంగంలో 75 శాతం రొయ్యగల దిగిబడి ఉందన్నారు. ఎగుమతులు పరిశీలిస్తే ఒక్క ఆంధ్రరాష్ట్రం నుంచే 60శాతం మేరకు ఉంటున్నాయన్నారు. అమెరికా దేశం విధిస్తున్న సుంకాన్ని తగ్గించే దిశగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకొలేకపోతున్నాయని ప్రశ్నించారు. అంతర్జాతీయ ఒప్పందాలను అనుసరించి సుంకాలు వసూళ్లు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం అధ్యక్షులు పి.శ్రీరాములు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్‌లు మాట్లాడుతూ దేశంలో ఆక్వా రంగంలో రైతులు 9 లక్షల టన్నుల మేరకు రొయ్యల దిగుబడి అవుతుందన్నారు. ప్రధానంగా ఏపి, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలల్లో ఆక్వా సాగుబడి ఎక్కువగా ఉందన్నారు.నూటికి 70 శాతం ఆక్వా సాగుబడి ఆంధ్రరాష్ట్రంలో ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు, కష్టనష్టాలను ఆక్వా రైతాంగం ఓర్చుకోని రొయ్యల సాగుబడి చేస్తున్న నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా సుంకాన్ని పెంచి వసూళ్లకు పాల్పడటం వల్ల ఎగుమతులు గణ ణీయంగా తగ్గిపోతున్నా యన్నారు. ఇదే అదనుగా రొయ్యలు కొనుగోలు చేసే వారు తమ ఇష్టానుసారంగా ధరలను తగ్గించి వేస్తు ఆక్వా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఆక్వా రైతు షబ్బీర్ ఖాన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు కారణంగా ఆక్వా రంగం ఇప్పటికే దెబ్బతిన్నదన్నారు. ఇన్ని కష్టనాష్టాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఆక్వా రంగాన్ని నమ్ముకొని రొయ్యల సాగుబడి చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ విదేశీమాదకద్రవ్యాన్ని మన దేశానికి తీసుకొచ్చేందుకు పనిచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా దేశం తీసుకున్న నిర్ణయాన్ని ఆరంభంలోనే ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సీడీ ప్రకటించి ఆక్వా రంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆక్వా రైతులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆ రంగాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న అనేక మంది కూలీల జీవనం అగమ్య గోచరంగా మారిపోతుందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లురు గోపాల్, ముత్తుకూరు మండలం రైతు సంఘం నాయకులు గడ్డం అంకయ్య, ఇందుకూరు పేట రైతు సంఘం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రుతుపవనాల కాలంలో పరిశుభ్రత, వ్యాధులపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో వస్తున్న రకరకాల వ్యాధుల మీద విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కందుకూరు ప్రభుత్వ



అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్టెల్లా కారుణ్య విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల వర్షాకాల వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో వివరించారు. టైఫాయిడ్ , మలేరియా, డెంగ్యూ, ఇతర అపరిశుభ్రత వల్ల వ్యాప్తి చెందే వ్యాధులను మనం అప్రమత్తంగా ఉండటం వల్ల నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల జంతు శాస్త్ర, వక్ష శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పరిశుభ్రతపై , వ్యాధులపై అనేక మోడల్స్ , ఛార్ట్స్ తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమం మొత్తం కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఐ. అనూష, వక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, ఎం బాలు నాయక్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ కె. నరేష్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు.కళాశాల వయసు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, కె. కరుణ రత్నకుమార్ , డాక్టర్ ఎన్వి శ్రీహరి ఉన్నారు.

సర్పంచ్ దంపతులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కొండేపి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల అధికారి ఎస్‌సి మహిళకు కేటాయించగా కొండేపి శాసనసభ్యులు , మంత్రి, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి , మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ఆశీస్సులతో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన కొమ్ము సుశీలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం కల్పించినందుకు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే కతజ్ఞతలు తెలిపారు. కొండేపి పంచాయతీలోని సర్పంచ్ నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్ సుశీల రవికుమార్ దంపతులను శాలువాతో సత్కరించిన అనంతరం స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. . సర్పంచ్ దంపతులను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్ము కవిరాజు , సర్పంచ్ బంధువులు దున్న ఆంటోనీ , పందిటి చంద్రశేఖర్ , ఏసుపోగు యోహాను , ముట్లూరి మోజెస్ ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - లింగసముద్రం : సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ సరైన మార్గాన్ని విద్యార్థి దశలోనే ఎంచుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఎస్సై నారాయణ చెప్పారు. శనివారం మండలంలోని తిమ్మారెడ్డి పాలెం లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఈవ్ టీసింగ్,సైబర్ నేరాలు మరియు నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వల్ల జీవితంలో జరిగే అనర్థాలను వివరించారు. అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి కూడా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ గంజాయి గురించి వివరాలు తెలిస్తే 197 కి కాల్ చేసి సమాచారాన్ని తెలియజేయాలని చెప్పారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - లింగసముద్రం : వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ వారు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతులు తీసుకోవాలని ఎస్సై నారాయణ చెప్పారు. శనివారం పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేవారు నిబంధనలను పాటించాలని చెప్పారు. డీజే లు ఏర్పాటు చేసుకునేవారు 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

కరేడు ఉద్యమానికి మద్దతు

ప్రజాశక్తి -ఉలవపాడు : కరేడు రైతుల భూపోరాట ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీసంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ పేర్కొన్నారు.శనివారం ఆయన ఇక్కడ పర్యటించారు. .కరేడు రైతులు ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి, దేశస్థాయికి తీసుకెళ్లాలని త్వరలో కరేడు ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాయపాటి జగదీష్ సూచించారు. దళిత జాగతి రాష్ట్ర అధ్యక్షులు రబ్బవరపు ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్ష జాన్సన్, కందుకూరు డివిజన్ కన్వీనర్ రాజా ఈస్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో ముగిసిన డ్రోన్ శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్మార్ట్ డ్రోన్ అభివద్ధి , వస్తు అంతర్జాలం, కత్రిమ మేధస్సుతో అనే ఆరు రోజుల శిక్షణా శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈనెల 18న ప్రారంభమైన ఈ శిబిరంలో మూడవ సంవత్సరం విద్యార్థులు విస్తతంగా పాల్గొన్నారు.అట్రైన్ స్మార్ట్, ఎపిట్ పరిశోధన ప్రయోగశాలలు, హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో నిపుణులు కే. ప్రశాంత్, డి. విలియమ్, యం.డి మహమ్మద్ అబ్దుల్ బొహద్దిన్, విద్యార్థులకు డ్రోన్ రూపకల్పన, వస్తు అంతర్జాలం అన్వయాలు, కత్రిమ మేధస్సు వినియోగంపై ప్రత్యక్ష ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారు.ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకాల జ్ఞానంతో పాటు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ఆచరణాత్మక అవగాహన కల్పించడం మా లక్ష్యమన్నారు. భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు కత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ, వస్తు అంతర్జాలం కీలకం. అందుకే మా కళాశాల తరచూ వినూత్న శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ శిక్షణ విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు మార్గం చూపుతుందన్నారు. ప్రిన్సిపాల్ సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత వ్యవసాయం, వైద్య సేవలు, రక్షణ, సర్వే రంగాలలో విస్తతంగా ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ శిక్షణతో మా విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తారని మాకు నమ్మకం ఉందన్నారు.విభాగాధిపతి జి. సురేష్ మాట్లాడుతూ మా విభాగం ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు కషి చేస్తుంది. ఈ శిక్షణ వారిని పరిశ్రమల అవసరాలకు మరింత దగ్గర చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ షాపు కోఆర్డినేటర్ మస్తాన్ వలి, విభాగ అధ్యాపకులు హనుమంత్ రావు, రామ కోటేశ్వర రావు, శ్రీకాంత్, సోమినేని మాధవ తదితరులు పాల్గొన్నారు.శిక్షణ ముగిసిన అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసారు.రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ ఈ శిక్షణతో విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రావీణ్యం సంపాదించి, భవిష్యత్తులో ఉపాధి , పరిశోధన రంగాలలో ముందంజ వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

'టంగుటూరి'కి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ అన్నారు. ఆంధ్ర కేసరి 154 వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు నందు ఉన్న శ్రీ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవాసమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు.కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ పాల్గొని ఆంధ్రకేసరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచి రాజు మురళీమోహన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. డిఎస్‌పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్ర కేసరి ధైర్యాన్ని, వారు దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని వారి స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి మన రాష్ట్రానికి ఎన్నో మంచి పనులు చేశారన్నారు. ఇంకా టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు మాట్లాడారు. స్థానిక అన్న క్యాంటీన్‌లో మూడు పూట్ల పేదలకు ఉచితంగా ఆహారం పంపిణీ చేశారు. సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్పగుంట సుబ్రహ్మణ్యం, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఐవీ నాగరాజారావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి, నారాయణం రాధాకష్ణమాచార్యులు, చలంచర్ల రమణమూర్తి,పిన్నం రాజు ప్రభాకర్, బ్రహ్మానందం, న్యాయవాది జగదీష్, బిజెపి పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి ప్రసాదరావు ఉన్నారు.

కోవూరు రోడ్డులో.. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి సందర్భంగా కోవూరు రోడ్డు నందు ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ విజయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును తన తండ్రి గారైన డాక్టర్ కంచర్ల రామయ్య తమ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలని పేరు పెట్టినట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ దామెరా హిమ వంశి, డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, ఆంధ్ర కేసరి సేవా సమితి ప్రెసిడెంట్ మంచిరాజు మురళీమోహన్, సమితి సభ్యులు, పట్టణ టిడిపి నాయకులు, బిజెపి నాయకులు ఉన్నారు.

ఉలవపాడు: స్థానిక శాఖా గ్రంధాలయంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర కేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహనీయుడు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినట్లు గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు తెలిపారు.




కందుకూరులో..

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ స్ఫూర్తి ప్రదాత ఆంధ్ర రాష్ట్రం తొలి సిఎం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తొలుత నగరంలోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలవేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత ఆయన అని అభిప్రాయం వ్యక్తం చేశారు. యువతరానికి ఆయన స్ఫూర్తిదాయకమని కొనియాడారు. 1872వ సంవత్సరంలో ఆగస్టు 23న ఆత్మకూరు గ్రామం బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ లోని మధ్యతరగతి కుటుంబంలో ఆయన జన్మించారని తెలిపారు. ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, న్యాయ శాస్త్రంలో పట్టా పొంది, న్యాయవాది వత్తిని ఆయన కొనసాగారన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ధైర్య సాహసాలతో స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా నిస్వార్ధ సేవలు అందించి, ఆంధ్ర కేసరి అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన గొప్ప మహోన్నతుడని తెలిపారు. నేటి యువతరం మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి తాళ్లూరు పెంచలయ్య, రమణారావు రిటైర్డ్ ఆర్టిసి ఉద్యోగి రమణారావు, శర్మ ఉమారావు తదితరులు పాల్గొన్నారు.

4నుంచి సినీ ఆర్కెస్ట్రా కళాకారుల ఓట్ల నమోదు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సినీ ఆర్కెస్ట్రా మ్యూజికియాన్స్ అసోసియేషన్ కళాకారుల ఓట్ల నమోదు కార్యక్రమం ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి.రాజశేఖర్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ అసోసియేషన్ గత కమిటీ పదవి కాలం ముగియనున్న కారణంగా నమోదు చేసుకోని, నూతన కళాకారులు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 24వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తమ కమిటీకి సంబంధించిన కళాకారులైన గాయని గాయకులు, ఇన్స్ట్రుమెంట్ ప్లేయర్లు, ఆర్గనైజర్లు అసోసియేషన్ లో ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. తమ కమిటీ ఎన్నికల సందర్భంగా ఓటర్ లిస్టు తయారు చేయాల్సి ఉందని తెలిపారు. కమిటీ అధ్యక్ష, సహ అధ్యక్ష, సహాధ్యక్ష, కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీలు, ట్రెజరర్ లను ఎన్నుకోవాల్సి ఉందని తెలిపారు. కళాకారుల ఓటర్ల నమోదు అనంతరం ఎలక్షన్ జరుగుతేదీ, ప్రదేశము, ఎన్నికల అధికారి సమాచారంతో విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మిశ్రా, జీవన్, భాస్కర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఇక పెరోలుకు లేఖ ఇవ్వను..

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : నెల్లూరుకు చెందిన జీవిత ఖైదు శ్రీకాంత్ పెరోల్ కోసం లేఖ ఇచ్చానని, అది తప్పుగా తెలిసిందని, ఇక జీవతంలో పెరోలుకు లేఖ ఇవ్వనని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాంత్ పెరోల్ కోసం ఆయన తండ్రి, సొదరుడు తన దగ్గరకు వచ్చారని, తాను, గూడూరు ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ ఇద్దరం లేఖ ఇచ్చామన్నారు. ఆ లేఖ తిరస్కరిస్తూ హోం శాఖ లేఖ రాసిందన్నారు. సరిగ్గా 14 రోజుల తర్వాత శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరైందన్నారు. దానికి తమకు ఎలాంటి సంబందమూ లేదని, స్పష్టం చేశారు. తనపై వైసిపి నేత ఆనం విజయకుమార్‌రెడ్డి విమర్శలు చేశారన్నారు. తాను పాలడబ్బాకు కూడా డబ్బులు లేని వ్యక్తినని, ఇప్పుడు కోట్ల రూపాయలు సంపాదించారని విమర్శించారన్నారు. నిజమేనని, తన కుటుంబానికి అనేక మంది స్నేహితులు సాయం చేశారన్నారు. అనేక కష్టాలు పడి ఎదిగానన్నారు. రియల్ ఏస్టేట్ వ్యాపారం చేసి సంపాదించుకున్నానని, అందులో తన కార్యకర్తలకు పది రూపాయలు సాయం చేశానని గుర్తు చేశారు. తమను అనవసరంగా రెచ్చగొట్టొద్దని, చంద్రబాబు, లోకేష్ తమ చేతులు కట్టేశారని, నేను మాట విన్నా.. మా కార్యకర్తలు వినరని హెచ్చరించారు.



మీడియాతో మాట్లాడుత్నో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర'లో

ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచేలా కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది సిబ్బంది కృషి చేయాలని కార్పొరేషన్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నగరవ్యాప్తంగా 54 డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించేలా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కోటయ్య స్వామి గుడి వరకు ర్యాలీ చేసి మానవహారము ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు, ఎంఈఓ-1 కనపర్తి మాల్యాద్రి, ఎమ్ఈఓ-2 శివకుమార్, మండల టిడిపి నాయకులు అడపా రంగయ్య, బోయల్ల కొండపనాయుడు, గాలంకి ప్రసాదు ఉన్నారు.



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్‌పి కార్యాలయంలో శనివారం "వర్షాకాలంలో వరదలు మరియు అంటువ్యాధుల నివారణ" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఆర్ డిఎస్‌పి చంద్రమోహన్,ఎస్‌బి-2 సిఐ శ్రీనివాస రెడ్డి ఆర్ఐ అడ్మిన్ అంకమరావు, ఆర్ఐ ఎంటి హరిబాబు, దర్గామిట్ట ఎస్ఐ బ్రహ్మయ్య,ఆర్ ఎస్ఐ తిరుమల రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓ కార్యాలయంలో..

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం "స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం డిఎంహెచ్ఓ వి. సుజాత ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

విద్యుత్ సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడం సంస్థ యొక్క ప్రధాన బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్తు పంపిణీ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య అన్నారు. శనివారం ఆయన విద్యుత్తు భవన్‌లోని ఎస్ఈ వి.విజయన్ ఛాంబర్‌లో టౌన్ డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి విఘాతం లేకుండా ఉండేలా అన్ని విభాగాల సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలని సూచించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్, నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్స్, అకౌంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



ఎఎస్‌పేట దర్గా ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేస్తూ దర్గా పవిత్రతను నాశనం చేసే వారిపై వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆర్‌డిఒ బి.పావని, డిఎస్‌పి కే.వేణుగోపాల్ హెచ్చరించారు. ఓ కళ్యాణ మండపంలో అతిథి గృహాలు, లాడ్జీలు, ఆరోగ్యం సరిగా లేనటువంటి వారిని సంరక్షించే కేర్ టేకర్స్ తదితరులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ఒక్క లాడ్జీ, అతిథి గృహాలలో రూములు బాడుగకు తీసుకునే వ్యక్తుల వివరాలను, వారి ఆధార్ కార్డు వారి గుర్తింపు కార్డులతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అలాగే ఇక్కడికి వచ్చే భక్తులలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిని గుర్తించి అటువంటి కార్యక్రమాలు నివారించాలన్నారు. కార్యక్రమంలో సంగం సిఐ వేమారెడ్డి, ఎఎస్‌పేట ఎస్ఐ సైదులు, తహశీల్దారు కె.అనిల్ కుమార్, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

మాణిక్యరావు శతజయంతి ఉత్సవం



ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అధ్యాపక ఉద్యమ నేత ఎం.జె. మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం కళాశాలలోని శంకరన్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ ఉత్సవాలను జవహర్ భారతి అధ్యాపక సంఘం, ఎంజిఎం మెమోరియల్ కమిటీ సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యాపక సంఘం అధ్యక్షులు అయిన డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఎయిడెడ్ అధ్యాపకులకు వేతనాలు సాధించడంలో పెన్షన్ సౌకర్యం పొందుటలో జీతాలు వారివారి అకౌంట్లకు నేరుగా జమయ్యే సదుపాయం మాణిక్యరావు కృషి ఎంతో ఉందని తెలిపారు. ఎంజెఎం మెమో రియల్ కమిటీ సెక్రటరీ, గుంటూరు ఎసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మోజెస్, కళాశాల విశ్రాంత అధ్యాపకులు వి. చెంచయ్య, ఎం జే ఎం మెమోరియల్ కమిటీ జాయింట్ సెక్రటరీ మాణిక్యరావు రావు కుమారుడైన విజయ్ కుమార్‌లు ప్రసగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ వై.పరుసురాం హాజరై, మంచి ప్రవర్తనతో నడచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని అక్కడున్న ఖైదీలకు తెలిపారు. అక్కడ అందించున్న ఆహార పదార్థాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఏ.సాయిప్రసాద్, జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, లోకేందర్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

'అక్షర' వలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక వెలుగు కార్యాలయంలో అక్షర వాలంటీర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు వివోఎలు, క్షేత్ర సహాయకులు, ఎన్‌జిఒలు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులు మొదలైన బొధ్యాకులందరూ ఈ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వాలంటీర్లుగా చేరి నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాలంటీర్లు, వివోఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ పిటిషన్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సత్తాచాటిన 'గీతాంజలి' విద్యార్థులు

ప్రజాశక్తి-కోవూరు : గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తతీయ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు హైదరాబాద్ ట్రేడ్ ఆఫ్ హైదరాబాద్ పోటీల్లో తమ సత్తాచాటి అవార్డులు సాధించారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డాక్టర్ ఎన్.సుబ్బారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూ, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మజాశ్య, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్రకుమార్, విభాగాధిపతులు విజేతలను అభినందించారు.

నిర్మాణాలు మరింత వేగవంతం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా పరిషత్ సిఇఓ మోహన్‌రావు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో నిర్మాణం చేస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణంలో కోవూరు ఎడిఎ అనిత తనిఖీలు చేశారు. రిజిస్టర్లు బిల్లులు నక్షత్రంగా ఉన్నాయా లేదా అని ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని, రాబోయే కాలం సీజన్ కాబట్టి రైతులకు ఎటువంటి కొరత లేకుండా అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి షేక్ జలీల్, విజయమూరు వ్యవసాయ అధికారి వాసు పాల్గొన్నారు.

సైబర్ నేరాల ఉచ్చులో పడొద్దు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి చాలామంది అమాయకులు వేలకోట్ల డబ్బులను పోగొట్టుకుంటున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సైదులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడారు. జీవిత వరుసగా రెండు మీసేవ కేంద్రాలు, గత రెండు మాసాల్లో సుమారు ఒక యాప్ ద్వారా రూ.33వేల ఒక వ్యక్తి పోగొట్టుకున్నారని కావున ఈ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

చిన్నారులు విధిగా టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-జలదంకి : ఐదు నుండి పది సంవత్సరాలలోపు చిన్నారులు విధిగా టీకాలు వేయించుకోవాలని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ బత్తిన అయ్యరెడ్డి పేర్కొన్నారు. జాతీయ వ్యాధి నిరోధక ముగింపు కార్యక్రమం శనివారం జలదంకిలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగింది. జలదంకి పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అయ్యరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డిహెచ్ఇఒ హరిప్రసాద్, ఎంపిహెచ్ఎ కృష్ణవేణి, ఆశావర్కర్లు, విద్యార్థుల పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

డిజేలకు అనుమతుల్లేవ్..


ప్రజాశక్తి-జలదంకి : చవితి పండుగ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే చోట డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి ఎల్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ పోలీస్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాలు ఏర్పాటు వద్ద అగ్ని ప్రమాదాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్శన అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు అనుమతి కోసం ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ప్రత్యేక యాప్‌లో విగ్రహ ఏర్పాటు వివరాలు, విగ్రహము ఎత్తు తదితర వివరాలు తెలిపి, సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా అనుమతులు పొంది నిర్వహించుకోవాలని సూచించారు. వారితోపాటు సంగం సిఐ వేమారెడ్డి, ఎస్ఐ సైదులు ఉన్నారు.

రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు మండల పరిధిలో ప్రభుత్వం ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ పారదర్శకత పెంపొందించేందుకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డు పంపిణీకి శ్రీకారం చుట్టిందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు.



స్మార్ట్ రేషన్ కార్డులు ఈ నెల ఆగస్టు 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సంబంధిత సచివాలయం సిబ్బంది ద్వారా బయోమెట్రిక్, ఐరిస్, ఫేస్ రీడర్, ఒటిపి, పద్ధతిలో అథెంటికేషన్ చేసి స్మార్ట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అందుబాటులు లేని లబ్ధిదారులు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సంబంధిత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధి కోసం వలస వెళ్లిన వారికి సెప్టెంబర్ 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సంబంధిత రేషన్ షాపులకు మ్యాపింగ్ చేయబడిన సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు అందజేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో డిటి ప్రదీప్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర శర్మ, ఆర్ఐ ప్రభుదీప్, ఆపరేటర్ రాంబాబు పాల్గొన్నారు.

కావలిలో డైవర్షన్ పాలిటిక్స్..

మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డిపై అక్రమకేసు బనాయించారని మాజీ మంత్రి కాకాణి ధ్వజం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో ఎం.ఎల్.ఎ. కావ్య కృష్ణారెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, అందులో భాగమే మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అక్రమ కేసు పెట్టినట్లు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన కావలికి వచ్చి, మాజీ ఎంఎల్ఎ, కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మమ్మను పరామర్శించిన అనంతరం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాని మనీ స్కామ్ లో రూ.800 కోట్ల అవినీతి జరిగిందని, అందులో కావలి ఎం.ఎల్.ఎ. దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి రూ.100 కోట్లు నొక్కేసి, ఈ స్కామ్‌ను నీరుగార్చారని రామిరెడ్డి ఆరోపించారన్నారు. దాన్ని డైవర్ట్ చేసేందుకే, అన్నవరం క్వారీ వద్ద కావ్యా కృష్ణారెడ్డిని హతమార్చే కుట్రను ప్రతాప్‌కుమార్ రెడ్డి చేశాడని, పోలీసులు అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టారని కాకాణి ఆరోపించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపికి చెందిన అనేక మందిపై కేసులు నమోదవుతున్నాయన్నారు. కృష్ణారెడ్డి చేస్తున్న అక్రమ మైనింగ్ గురించి ఫోటోలు సేకరించేందుకు డ్రోన్‌తో వెళ్లిన ఫోటో గ్రాఫర్లను, పట్టుకుని, వాళ్లకు కత్తులు కూడా పుట్టించి, అక్రమ కేసు పెట్టి, అందులో రామిరెడ్డిని ముద్దాయిని చేశారని తెలిపారు. ఎవరూ లేని ప్రాంతంలో హత్యాయత్నం చేయడం అనడం ఏమిటని కాకాణి ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలు ప్రజలకు ఇప్పటికే అర్థమైందన్నారు. కావలి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక అక్రమ కేసులు నమోదయ్యాయన్నారు. 10 ఏళ్ళు ఎంఎల్ఎగా చేసిన వ్యక్తి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిపై కేసులు నమోదు చేస్తే ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. తాజా కేసులలో ఎవరు కేసులు పెట్టారు.. వారి వెనుకెవరు ఉన్నారు.. అంతా తమ ప్రభుత్వం వచ్చాక వారి సంగతులు తెలుస్తామన్నారు. మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సౌమ్యుడు అని అందరికీ తెలుసన్నారు. దాడులు జరుగుతుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారన్నారు. ఇలాంటి ఎన్నికేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి అండగా ఉంటామన్నారు. సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, మద్దిబోయిన వీరరఘు, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, కుందుర్తి కామయ్య, కనుమర్లపూడి వెంకటనారాయణ, దామిశెట్టి సుధీర్ నాయుడు, జంపాని రాఘవులు, నాగేశ్వరమ్మ, వెంగళశెట్టి కళ్యాణి, చల్లంచర్లపద్మ, ఎ.కె.సుందరరాజన్, పరుసు మాల్యాద్రి, గుడ్లూరు మాల్యాద్రి, చిన్న పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ అగ్రనేత 'సురవరం'కు నివాళులు

ప్రజాశక్తి-కావలి : కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) పూర్వ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి పూడ్చలేని నష్టమని మహిళా సామాజిక కార్యకర్త చాకల కొండ శారద తెలిపారు. కమ్యూనిస్ట్ ఉద్యమానికి అనేక హోదాల్లో వారి సేవలు మరువరా నివన్నారు. మహావక్త, మేధావి సుధాకర్ రెడ్డి తన విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలాన్ని కలిగి, ఆయన పార్టీని జాతీయ స్థాయిలో బలోపేతం చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యమం విజయాలను సాధించారన్నారు. అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో మరణించిన సురవరం సుధాకర్ రెడ్డికి లాల్ సలాంలన్నారు. ఆయన స్ఫూర్తితో యువతరం పోరాటమార్గం దిశగా సాగాలని చాకలకొండ శారద కోరారు.

జిల్లాతోనే మెట్టప్రాంతం అభివృద్ధి

ప్రజాశక్తి - ఉదయగిరి

వెనుకబడిన ప్రాంతంగా అనాదిగా నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైన ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉదయగిరి జిల్లాతోనే సాధ్యమని మంత్రివర్గ ఉపసంఘానికి వినతి పత్రాన్ని పంపాలని వైసిపి నాయకులు తహశీల్దార్ ఎల్ రామ్మోహన్‌కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులుగా తహశీల్దార్‌ను కలిసి వినతిని అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు కొత్త జిల్లాల పేర్ల మార్పులు చేయడం సరిహద్దులు చేర్పులు మార్పులు చేయడానికి అధ్యయనం చేయడం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంత్రివర్గ



వినతిపత్రం అందజేస్తున్న జిల్లా సాధన కమిటీ సభ్యులు

ఉపసంఘం ఏమైనా సూచనలు సలహాలు అర్జీల రూపంలో ఇవ్వమని కోరడం జరిగిందని మీరు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ వినతిని వారికి అందజేయాలన్నారు. ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే అమరావతిలో ఉన్న మంత్రివర్గ ఉపసంహాన్ని కలిసి ఉదయగిరి జిల్లా చేయాలని వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముట్టుకుందు తిరుపతి రెడ్డి, పెద్దిరెడ్డి, సోమిరెడ్డి రమణారెడ్డి, చెన్నయ్య, ఉప్పుటూరి హరి, ఈర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ప్రగతి' స్కూల్లో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



విద్యార్థినికి బహుమతినిస్తున్న దృశ్యం

ఆత్మకూరు పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రయాన్ టు ఎఐ ఇండియా జర్నీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 7, 8, 9, 10 వ తరగతుల విద్యార్థులకు ప్రతిభ పాటవపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి 10వ తరగతి ధనుష్, రెండో బహుమతి పి.హర్షిక, మూడో బహుమతి కె.రేవతి సాధించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.రామ్మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఎస్.అమరావతి, వెంకటేశ్వర రెడ్డి, శివారెడ్డి, దివ్య, కామాక్షి, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కావలిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి-కావలి



కావలిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ "కావలి జిల్లా సాధన సమితి" ఆధ్వర్యంలో పట్టణంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి జిల్లా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ కావలి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి, కావలి జిల్లా ఏర్పడితే జరిగే అభివృద్ధి, కావలి జిల్లాగా ఏర్పడకపోతే జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి ఈ కరపత్రాన్ని విడుదల చేస్తున్నట్లు కావలి జిల్లా సాధన సమితి సభ్యులు తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో నెల్లూరు జిల్లా తీవ్రంగా నష్టపోతుందని అందులో భాగంగా కావలిప్రాంతం మరింతగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి పరిశ్రమలు లేని, పోర్టులు లేని ప్రాంతంగా మిగిలి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావలి జిల్లా ఏర్పడితేనే అన్ని మంచి అనుకూలమైన సమయం అని, కావలి ప్రాంత ప్రజలు ప్రముఖులు అన్నిరంగాల ప్రజలు కావలి జిల్లా కోసం జరిగే ఉద్యమంలో పాలుపంచుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కావలి జిల్లా సాధన సమితి సభ్యులు పులి చక్రపాణి, కరవది భాస్కర్, పులి రజిని, అఖిలగుంట రమేష్, గుడిపల్లి వేణు, మాకన కిషోర్, సిద్ధు, ఐజాక్, దానియేలు తదితరులు ఉన్నారు.

పింఛన్ల పునరుద్ధరణకు చర్యలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలో సిపిఎం మండల కార్యదర్శి ఆధ్వర్యంలో వికలాంగుల పింఛను పునరుద్ధించాలి అంటూ ప్రజాశక్తి పేపర్లో వచ్చిన వార్తకు ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ ప్రసన్నకుమారి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలంలో 103 మంది వికలాంగులకు రీ అసెస్మెంట్ నోటీసు ఇవ్వడం జరిగింది. దానిలో 40శాతం కంటే తక్కువ పర్సంటేజ్ ఉన్న వికలాంగులకు, వికలాంగత్వము తాత్కాలికం అని నోటీసు ఇచ్చిన వారికి అసెస్మెంట్ అవసరం లేదని వారికి ఇవ్వబడిన నోటీసు క్యాన్సిల్ చేయబడినదని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చిన మేర సదరు పెన్షన్ దారులకు ఎప్పటిలాగానే తదుపరి నెలలో కూడా పింఛను అమౌంట్ మంజూరు కాగలదని, ఎవరు కూడా ఎలాంటి బాధలు పడవలసిన అవసరం లేదని, ఏ అధిక్షారి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని తెలియజేశారు.

సిపిఐ రాష్ట్ర మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఒంగోలు పట్టణంలో 23, 24, 25 తేదీల్లో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యమాల మధు పిలుపునిచ్చారు. 23వ తేదీ జరిగే బహిరంగ సభకు ఆత్మకూరు పట్టణం నుంచి కూడా సిపిఐ కార్యకర్తలు తరలివెళ్లారు. మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు మీద అదేవిధంగా గత కార్యక్రమాల సమీక్షించి భవిష్యత్తు కార్యక్రమాలను కూడా రూపొందిస్తారని నాయకులు తెలియజేశారు. తరలివెళ్లిన వారిలో సిపిఐ టౌన్ కార్యదర్శి నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హజరత్తయ్య, మాల కొండయ్య, ఎన్ కొండయ్య, రమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎఐ, సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక సదస్సు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆగస్టు 22, 23 తేదీల్లో "ఆధునిక రక్షణ సాంకేతికాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ రెడినెస్" అంశాలపై రెండు రోజుల నిపుణుల ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ సదస్సులకు సీనియర్ నావల్ వెటరన్, చీఫ్ స్ట్రాటజిక్ డిఫెన్స్ అడ్వైజర్ కమాండర్ వై.వి.వి. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. రక్షణ సాంకేతికాలను విద్యతో అనుసంధానించి వివరించిన కమాండర్ ప్రసాద్ ఆలోచనలు అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచాయి. డైరెక్టర్ డాక్టర్ కె.రాజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.వి. రమణా రెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరిలో..

సినిమా హాల్ సెంటర్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని, బురదను పంచాయతీ కార్మికులతో కలిసి శుభ్రం చేసి డ్రెయినేజీలో ఉన్న పూడికను తీశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, తహశీల్దార్ ఎల్.రామ్మోహన్, ఎంపిడిఒ అప్పాజీ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్స్, అంగన్‌వాడీ సిబ్బంది, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నగర పంచాయతీ కమిషనర్ డి.బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు యర్రటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, పలువురు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పారిశధ్య కార్యక్రమాలలో 20వ వార్డ్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంగా ఉండాలని కార్యక్రమాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తనవంతు పాత్రగా తాను వీధిలో ఉడ్చి దోమల మందు పిచికారి చేశానన్నారు. వార్డులో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 20వ వార్డు టిడిపి అధ్యక్షులు సీనయ్య, నాగులూరి చిన్నబ్బాయి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతినెలా శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులందరూ కలిసి పరిసరాలు పరిశుభ్రం చేసి, మురుగు నీరు నిల్వ ఉండడం వలన వచ్చే వ్యాధులను అరికట్టడానికి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి.నాగేశ్వర రావు, ఆయుబ్ అహ్మద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అభినందించారు.

ప్రజాశక్తి-జలదంకి : పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరీ బాధ్యత అని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. జలదంకి జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జలదంకు ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, పులుగుంట మహేందర్ రెడ్డి, కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళులు



ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తుపాకీకి ఎదురు వెళ్లి పోరాడిన ఆంధ్ర కేసరి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుజ్జిరెడ్డి, సుబ్బారెడ్డి, ఎఓ రఘురామయ్య, ఇఒపిఆర్‌డి భువన, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెడ్డి, టైపిస్ట్ అశ్విని, కంప్యూటర్ ఆపరేటర్ సుధారాణి, పంచాయతీ కార్యదర్శి జునేద్, ఎంఆర్‌సి బ్రహ్మయ్య, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని ఎంపిడిఒ అప్పాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం తన కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మాజీ సొసైటీ అధ్యక్షులు వెంకటస్వామి, నీటి సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సమద్, నాయకులు రాజా, కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆంధ్ర కేసరి లేట్ టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రను జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ సునీత, డాక్టర్ కిషన్, లహరి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటీష్ పాలకులతో పోరాడిన యోధుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయి కిరణ్, విఆర్ఒలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సోమ్లా నాయక్ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జ్యోతి, ఆర్ఐ సల్మా, విఆర్ఒలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హేమంత్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ గోపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైమన్ కమిషన్ వ్యతిరేకంగా మద్రాసులో తుపాకీకి ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి, ఆంధ్రకేసరి చేసిన త్యాగాలు, పోరాటాలను స్మరించుకున్నారు. ఆయన చిత్ర పటానికి తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఎంపిడిఒ గోపి, శ్రీనివాసులు పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ ఎంపిడిఒ,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివా ళులర్పించారు.

కోవూరు గ్రంథాలయంలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కె.భారతి ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, గ్రామస్తులు, లైబ్రరియన్ సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

'విట్స్'లో జాతీయ అంతరిక్ష దినోత్సవం

ప్రజాశక్తి-కావలి



స్పేస్ ఎ.ఐ. పయనీర్స్ ఐడియా థాన్ ఛాలెంజ్ శీర్షికన స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ అబ్బురపరిచినట్లు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఐఎస్‌సి రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ ఐ.వి. మురళీకృష్ణ తెలియజేశారు. వినూత్న ఆలోచనలను ప్రదర్శించిన ముగ్గురు విద్యార్థులకు తమ ఐస్పేస్ అంతరిక్ష పరిశోధన సంస్థలో ఇంటర్న్‌షిప్‌ను అందించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన రాకెట్ నమూనాలు అతిథులను, హాజరైన వారిని ఆకట్టుకుని ప్రత్యేకంగా నిలిచాయి. విద్యార్థుల అరిశోధనా జిజ్ఞాసను సామాజిక సమస్యల నిర్మూలన దిశగా మలచాలని సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనిల్‌కుమార్‌కు సూచించారు. ప్రదర్శించిన ఆవిష్కరణలను సిఎస్ఇ ఐఒటి ఆచార్యులు ఈశ్వరయ్య, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ సృజన చంద్రారెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కొండారెడ్డి, కార్యక్రమ అతిథి, అంతరిక్ష పరిశోధకుడు శివతేజ పరిశీలించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు సమర్పించిన ప్రెజెంటేషన్లను అధ్యాపకుడు రాజేష్ పర్యవేక్షించి విజేతలను ప్రకటించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా ఆర్అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ వ్యవహరించారు. ఘనంగా కార్యక్రమం నిర్వహించినందుకు చైర్మన్ విద్యాధర కుమార్ రెడ్డి నిర్వాహకులు ఐఐసి కన్వీనర్ డాక్టర్ రిజ్వాన్, ఐఐసి సభ్యులను ప్రశంసించారు. విద్యార్థుల పరిశోధనకు కావాల్సిన వసతులు సమకూర్చడానికి నిత్యం ముందుంటామని అకడమిక్ డైరెక్టర్ ప్రత్యూషరెడ్డి, అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లిఖిత్ రెడ్డిలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి వి సునీల్ కుమార్, ఎఐ విభాగాధిపతి డాక్టర్ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.